# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

ఆదివారం | 27 ఏప్రిల్ 2025 | 8 పేజీలు




5

## ఉత్తమ ప్రతిభకు నగదు బహుమతి

ఎస్ఐ, కానిస్టేబుల్‌ను అభినందించిన డీజీపీ జితేందర్



భూ భారతి చట్టం అమలుతో

## భూ సమస్యలకు స్వస్తి

- పెండింగ్‌లో ఉన్న సాదా బైనమాల క్రమబద్ధీకరణ
- నూతన చట్టంతో భూ సమస్యలకు సత్వర పరిష్కారం
- భూభారతిపై అవగాహన అవసరం
- అవగాహన సదస్సులో ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

వివరాలు 8లో

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూభారతి చట్టంపై విస్తృత చర్చ జరగాలని, తద్వారా చట్టంపై అవగాహన కలిగి సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆదిలాబాద్ అర్బన్ మండల భూభారతి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే శంకర్‌తో కలిసి సదస్సును ప్రారంభించారు. చట్టం విధివిధానాలపై అధికారులు రైతులకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ.. ధరణి చట్టంలో లేని అనే క నిబంధనలను 1971 రెవెన్యూ చట్టంలోని మంచి అంశాల ను తీసుకుని రైతులకు లబ్ధి చేకూర్చేలా భూభారతి చట్టాన్ని రూపొందించారన్నారు.

కేఆర్కే కాలనీలో కమ్యూనిటీ

## కాంటాక్ట్ ప్రోగ్రాం



6లో




5లో

# 'రజత' ఉత్సవం

### నేడు వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ భారీ సభ

- 25 ఏండ్ల పండుగకు సిద్ధమైన పార్టీ శ్రేణులు
- ఉమ్మడిజిల్లా నుంచి తరలివెళ్లనున్న వేలాది మంది
- ఆది నుంచి ఉద్యమ పార్టీతోనే ఆదిలాబాద్ జిల్లా
- పార్టీ శ్రేణుల్లో జోష్ నింపనున్న కార్యక్రమాలు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సన్నాహక సమావేశాలు
- నియోజకవర్గాల్లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యేలు
- ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న కొందరు నాయకులు
- గులాబీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ తరలింపునకు సన్నాహం
- తీవ్ర ఎండల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు



24సంవత్సరాలు పూర్తిచేసుకుని 25సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న బీఆర్ఎస్ పార్టీ.. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేసిన నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు యాక్టివ్ అయ్యారు. ఆయా నియోజకవర్గాల్లో పార్టీ కేడర్‌ను సన్నద్ధం చేసేందుకు మాజీ ఎమ్మెల్యేలు గత 20రోజులుగా సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేస్తూ జనాల తరలింపునకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. మండలాల వారీగా కార్యకర్తలు, నాయకులతో మాట్లాడుతూ సభ విజయవంతం చేసేందుకు విస్తృతంగా సమావేశాలు నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మాజీ మంత్రి, ఆదిలాబాద్ బీఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జీ జోగురామన్న, కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి, బోథ్ ఎమ్మెల్యే, ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ జాన్సన్ నాయక్ నేతృత్వంలో దిశా నిర్దేశం చేశారు. కొంతకాలంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో స్తబ్ధంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం నేపథ్యంలో కొత్త జోష్‌తో ముందుకు సాగుతోంది. 2001ఏప్రిల్ 27న ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) ప్రస్తుతం భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా కొనసాగుతోంది. 24ఏళ్లు పూర్తి చేసుకున్న ఆ పార్టీ 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ శ్రేణులకు దిశానిర్దేశం చేయడంతో పాటు.. భవిష్యత్ కార్యాచరణ కూడా ప్రకటించనున్న నేపథ్యంలో సర్వత్రా ఆసక్తి నెలకొనడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శ్రేణులు భారీగా తరలేందుకు సిద్ధమయ్యారు.



నీట్ పరీక్షకు పకడ్బందీ

## ఏర్పాట్లు చేయాలి

మే 4వ తేదీన నిర్వహించనున్న నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ సమావేశ మందిరంలో డీసీపీ భాస్కర్, అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, ఏసీపీ ప్రకాష్‌లతో కలిసి వివిధ శాఖల అధికారుల తో పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.



## ఉగ్రదాడికి నిరసనగా ఖానాపూర్ బంద్

# నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో మే 4వ తేదీన నీట్ పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి వివిధ శాఖల అధికారులతో నీట్ పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మే 4వ తేదీన జరుగనున్న నీట్ పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో జరుగనున్న నీట్ పరీక్షకు 1 వేయి 204 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, ఇందుకు గాను జిల్లాలో 4 పరీక్షా కేంద్రాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల-మంచిర్యాల, తెలంగాణ ఆదర్శ పాఠశాల-రాజీవ్ నగర్, మంచిర్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మే 4వ తేదీన మధ్యాహ్నం 2 గం౦ఎల నుండి సాయంత్రం 5 గం౦ఎల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కంట్రోల్ రూమ్, పరీక్ష కేంద్రాలలో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రశ్నా పత్రాలను పూర్తి బందోబస్తుతో భద్ర పర్చడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144, 163 సెక్షన్లు అమలు చేయడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని తెలిపారు. తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రశ్నాపత్రాల రవాణా జరుగుతుందని, ఇందుకు గాను పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, పరీక్ష రోజున ఉదయం 9 గం౦ఎల లోపు ప్రశ్నాపత్రాలు కంట్రోల్ రూమ్లో ఉంచాలని, నీట్ పరీక్ష విషయాలకు సంబంధించి ఎలాంటి పరిజ్ఞానం లేని ఇన్విజిలేటర్లను నియమించాలని, తదనుగుణంగా ఇన్విజిలేటర్ల జాబితా రూపొందించాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలోనికి మొబైల్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరుగదని, ప్రతి అభ్యర్థిని పరిశీలించి పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, మహిళా అభ్యర్థుల పరిశీలన కొరకు మహిళా సిబ్బందిని నియమించాలని తెలిపారు. పరీక్ష ముగిసిన తరువాత ఓ.ఎం.ఆర్. పత్రాల తరలింపు నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. 4 పరీక్షా కేంద్రాలలో ఒక్కొక్క పరీక్షా కేంద్రానికి ఒక ముఖ్య పర్యవేక్షకుడు, పాలనా విభాగం నుండి ఒక నోడల్ అధికారి, పోలీసుశాఖ నుండి ఒక నోడల్ అధికారిని నియమించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా ఏర్పాట్లు చేయాలని, వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించి, ఓ.ఆర్.ఎస్., అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్.టి.సి. అధికారులు బస్సులు నడిపించాలని, మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిబంధనల ప్రకారం అనుమతి లేకుండా పరీక్షా కేంద్రంలోనికి ఎవరికి అనుమతి ఉండదని తెలిపారు. దివ్యాంగుల సౌకర్యార్థం పరీక్షా కేంద్రాలలో వీల్చైర్స్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో నీట్ పరీక్ష విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చక్రపాణి, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ ప్రసాద్, వైద్య-ఆరోగ్యశాఖ, రెవెన్యూ, అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



### కుంటాల జలపాతం వద్ద అభివృద్ధి

## పనులను పరిశీలించిన కలెక్టర్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం కుంటాల జలపాతం వద్ద నిర్మిస్తున్న హరిత హోటల్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా పరిశీలించారు. జరుగుతున్న పనుల పురోగతి తీరుకు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ హాల్, కాటేజ్, స్విమ్మింగ్ పూల్, ఇంటర్నల్ సీసీ రోడ్ల నిర్మాణ పనులపై ఈఈని అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

## బెజ్జూర్ ఇన్‌చార్జ్ రేంజ్ అధికారిగా శ్రవణ్ కుమార్

**బెజ్జూర్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ ఇన్చార్జి రేంజ్ అధికారిగా శ్రావణ్ కుమార్ శనివారం రేంజ్ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. బెజ్జూర్ లో రేంజ్ అధికారిగా పనిచేసిన ముసవీర్ హజ్ యాత్రకు వెళ్ళడంతో ఆయన స్థానంలో బెజ్జూర్ డిప్యూటీ రేంజ్ అధికారి శ్రావణ్ కుమార్‌ను నియమించారు. ఈమేరకు బాధ్యతలు స్వీకరించారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిన ముక్రా (కే) గ్రామస్తులు

**ఇచ్చోడ, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**

ఓరుగల్లు జిల్లా ఎల్కతుర్తి వద్ద జరిగే బిఆర్ఎస్ పార్టీ 25వ రజితోత్సవ ప్లినరికి మండలంలోని ముక్రా కే గ్రామస్తులు ఒక్కరోజు ముందుగానే బయలుదేరారు. భుజానికి సంచి చేతిలో గులాబీ జెండా పట్టుకొని అడుగులో అడుగు వేస్తూ జై తెలంగాణ నినాదాలు చేస్తూ వారంతా ప్లీనరీకి తరలి వెళ్లారు. ముక్రా (కే) గ్రామాన్ని దేశంలోనే నెంబర్ వన్ గ్రామంగా నిలబెట్టిన ఘనత కేసిఆర్‌దని తామంతా బిఆర్ఎస్ వైపే ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ గాడ్గే మీనాక్షి మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# వృథాగా పోతున్న భగీరథ నీరు.. పట్టించుకోని అధికారులు



**లక్ష్మణచాంద, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**

వేసవిలో తాగునీటి కోసం నానా అవస్థలు పడుతుంటే మరో వైపు మిషన్ భగీరథ నీరు వృథాగా పోతున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మల్లాపూర్ ధర్మారం ప్రధాన రహదారిపై మల్లాపూర్ సమీపంలోని రాజరాజేశ్వర స్వామి ఆలయ పరిసరాల్లో మిషన్ భగీరథ పైపులైను గత పక్షం రోజుల క్రితం పగిలిపోయింది. దాదాపు 15 రోజుల నుంచి మిషన్ భగీరథ నీరు రోడ్డుపై వృథాగా పోవడం వల్ల గ్రామానికి తాగునీరు అందడం లేదని స్థానికులు ఆరోపించారు. రోడ్డుపై వెళ్తున్న వాహన చోదకులకు ఇబ్బందిగా మారిందని తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికార యంత్రం స్పందించి పైప్‌లైన్ పగిలి చోట వెంటనే మరమ్మతులు చేపట్టాలని మల్లాపూర్ గ్రామస్థులు కోరుతున్నారు.



# భార్యను చంపిన భర్త మృతి

### అనుమానాస్పద స్థితిలో మారుతి మృతదేహం లభ్యం

**గుడిహత్నూర్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలో గురువారం లట్పటే మారుతి అనే యువకుడు తన భార్య కీర్తి ని గొంతు కోసి అత్యంత కిరాతంగా చంపి పరారీలో ఉన్న విషయం విధితమే. అయితే శనివారం మండల కేంద్రంలోని చెరువులో జై భీమ్‌నగర్ సమీపంలో అనుమానస్పద రీతిలో శవమై కనిపించాడు. శనివారం ఉదయం జై భీంనగర్ కు చెందిన ఓ మహిళ బహిర్భూమికి వెళ్ళగా అక్కడ శవం కనిపించడంతో మహిళల భయంతో కేకలు వెయగా చుట్టుపక్కల వారు రాగ శవాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇచ్చోడ సిఐ భీమేష్,గుడిహత్నూర్ ఎస్సై మహేందర్ సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.కుళ్లిపోయి స్థితిలో ఉన్న మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదిలాబాద్ లోని రిమ్స్ కు తరలించారు. మృతుడు మారుతి తన భార్యను చంపిన రోజే తనను తానుగా కత్తితో తన గొంతు కోసి ఆత్మహత్యకు పాల్పడ్డడా లేదా పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడా.అనే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నిప్పంటుకొని పూరిగుడిసె దగ్ధం

**ఇచ్చోడ, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని పాత అంబేద్కర్ కాలనీకి చెందిన మచ్చ నర్సింగ్‌కు చెందిన పూరిగుడిసె ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని కాలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతోప్రమాదం తప్పింది. ఇంట్లోనే 10000 రూపాయల నగదుతో పాటు నిత్యవసర సరుకులు బట్టలు వస్తువులు కాలిపోయాయని ప్రభుత్వము తనను ఆదుకోవాలని బాధితుడు వేడుకొన్నాడు.



# బాల్య వివాహ ముక్త్ భారత్ కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

## జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్ర ప్రసాద్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**

ప్రతి మతంలో తప్పనిసరిగా వాళ్ల సాంప్రదాయం ప్రకారంగా పూజారులతోనే పెళ్లి జరిపిస్తుంటారని కచ్చితంగా అమ్మాయి, అబ్బాయి వయసును నిర్ధారించుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. శనివారం ఆదిలాబాద్ లోని విద్యానగర్ లో గల బాల్ రక్షక్ భవనంలో షూర్ ఎన్జీవో ఆధ్వర్యంలో పురోహితులకు, మౌలానా ఖాజీ, చర్చి పాస్టర్లకు ఈ నెల 30 అక్షయ తృతీయ సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ వెంకట్ స్వామి లు హాజరయ్యారు. అనంతరం షూర్ ఎన్జీవో ముద్రించిన బాల్య వివాహ చట్టం, శిక్షలు జరిమానాలకు సంబంధించిన కరపత్రాలను సభ్యులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు దశరథ్, డేవిడ్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ సతీష్, పిఓ ఐసి స్వామి, షూర్ ఎన్జీవో ప్రతినిధి కె.వినోద్, పురోహితులు, మౌలానలు, చర్చి పాస్టర్‌లు పాల్గొన్నారు.





### సివిల్స్‌కు ఎంపికైన సాయి చైతన్యను

## సన్మానించిన కలెక్టర్, ఎస్పీ

**ఆదిలాబాద్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
ఇటీవల వెలువడిన యూపీఎస్సీ ఫలితాలలో జాతీయ స్థాయిలో 68వ ర్యాంకు సాధించి సివిల్స్‌కు ఎంపికైన ఉట్నూర్‌కు చెందిన గిరిజన యువకుడు సాయి చైతన్య జాదవ్‌ను శనివారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా క్యాంప్ కార్యాలయంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

**హెడ్ కానిస్టేబుల్ కుమారుడిని సన్మానించిన ఎస్పీ..**
ఉట్నూర్‌కు సంబంధించిన హెడ్ కానిస్టేబుల్ గోవిందరావు కుమారుడు సాయి చైతన్య యూపీఎస్సీ లో 68వ ర్యాంకు సాధించి జిల్లా కీర్తిని పోలీసు కీర్తిని శిఖర స్థాయికి చేర్చారని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం హెడ్ కానిస్టేబుల్ గోవిందరావు ఆయన కుమారుడు సాయి చైతన్యనుఎస్పీ కార్యాలయంలో సన్మానించారు.



### సమ్మర్ క్యాంపులతో

## చిన్నారులకు ప్రయోజనం

**నిర్మల్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
పాఠశాలలకు వేసవి సెలవులు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేయడం వల్ల చిన్నారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చని నిర్మల్ చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ కృష్ణంరాజు అన్నారు. శనివారం నటరాజ నృత్య కళానిలయం ఏర్పాటుచేసిన సమ్మర్ క్యాంపులు ప్రారంభించారు. నృత్య మాస్టర్ నెట్టెం రాధ ఆధర్ లో ప్రతి సంవత్సరం ఈ క్యాంపులు ఏర్పాటు చేయడంతో పిల్లలు వివిధ కళల్లో రాణిస్తున్నారని నృత్య ప్రజలను చేయడం వల్ల విద్యార్థులకు మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తోడిశెట్టి పరమేశ్వర్ నిర్వాహకులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

**తాండూర్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
మండలంలోని నరసాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబి రం నిర్వహిస్తున్నట్లు మాదారం ఎస్సై సౌజన్య తెలిపారు. మెగా వైద్య శిబిరాన్ని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, మంచిర్యాల డీసీపీ భాస్కర్ ప్రారంభిస్తార న్నారు. ఈ వైద్య శిబిరాన్ని పరిసరాల గ్రామ గిరిజనులు, ప్రజలు సద్వినియోగం చేసుకొని వైద్య పరీక్షలు చేసుకొని విజయవంతం చేయాలని అమె కోరారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి వాట్సాప్ సేవలు



**నిర్మల్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
విద్యుత్ వినియోగదారులకు మరింత ఉత్తమ సేవలు అందించడంలో భాగంగా ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన 1912 టోల్ ఫ్రీ నంబర్‌తో పాటుగా కొత్త ఫీచర్ "వాట్సాప్ చాట్‌బాట్"ను అందుబాటులోకి తీసుకువచ్చామని నిర్మల్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి. సుదర్శనం తెలిపారు. ఇందులో మొదటగా వినియోగదారులు తమ మొబైల్ నుండి వాట్సాప్ లో 7901628348 నంబర్ కు హాయ్ అని చాట్ చేయగానే హాయ్ TGNPDCL కాల్ సెంటర్ కు స్వాగతం అని వచ్చి అందులో రిజిస్టర్ కంప్లైంట్, ట్రాక్ కంప్లైంట్, చాట్ విత్ ఏజెంట్ అని వస్తుంది. అందులో రిజిస్టర్ కంప్లైంట్ ఎంటర్ చేయగానే విత్ యూనిక్ సర్వీస్ నంబర్, విత్‌అవుట్ యూనిక్ సర్వీస్ నంబర్, ప్రీవియస్ మెను వస్తుంది. ఇలా విత్ యూనిక్ సర్వీస్ నంబర్ ఎంటర్ చేయగానే వినియోగదారుని విద్యుత్ సర్వీస్ వివరాలు వస్తాయి. ఇలా వివరాలను ఓకే చేయగానే కంప్లైంట్‌కు సంబంధించిన వివిధ రకాలు సవివరంగా మెనూలో కనపడుతాయి. అందులో కంప్లైంట్‌కు సంబంధించి సబ్ టైప్ లేదా చాట్ విత్ ఏజెంట్ వస్తుంది. ఇలా ఏజెంట్‌తో చాట్ చేయవచ్చు లేదా కంప్లైంట్ నమోదు చేసుకోవచ్చని చెప్పారు. కంప్లైంట్ ఐడితో ఒక నంబర్ జెనెరేట్ అయ్యి మీ ఫిర్యాదు నమోదు చేయబడుతుంది. తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత అధికారికి నివేదించబడిందని అని వినియోగదారునికి సమాచారం రూపకంగా మెసేజ్ వెళ్తుందని తెలిపారు. అలా భవిషత్తులో కంప్లైంట్ ఐడితో వినియోగదారుని సమస్యను ట్రాక్ చేసుకోవచ్చని చెప్పారు. కంప్లైంట్ పూర్తయిన తరువాతవినియోగదారునికి సమాచారంతో పాటు ద్వారా కాల్ వెళ్తుంది. అలాగే సమస్య పరిష్కరించిన తర్వాత ఫీడ్ బ్యాక్ ఇవ్వమని అడుగుతుంది లేదా సంతృప్తి చెందని యెడల మరల కంప్లైంట్ రిఓపెన్ చేయమని అడుగుతుందని చెప్పారు. అలాగే www .tgnpdcl .com వెబ్ సైట్ లో "వాట్సాప్ ఐకాన్ కనిపిస్తుందని ఆ ఐకాన్ క్లిక్క్ చేసుకొని చాట్ చేయవచ్చని చెప్పారు. వినియోగదారునికి ఉత్తమ సేవలు అందించడంలో భాగంగా సాంకేతికతను అందిపుచ్చుకుని సత్వర విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి వాట్సాప్ చాట్ బాట్" ఎంతో ఉపకరిస్తుందని చెప్పారు. అలాగే టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి సేవలు పొందగలరని కోరారు.

## కవి యాత్ర విజయవంతం



**నిర్మల్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి సాహిత్యాన్ని సమాజానికి వివరించేందుకు నిర్వహించిన కవి యాత్ర అందరి సహకారంతో విజయవంతం అవుతుందని కవులు కారంపూడి శంకర్ బి వెంకట్ పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు లింగన్న అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో పెన్షనర్ల భవనంలో కవి యాత్రపై సమీక్ష నిర్వహించి ఖమ్మం నుండి ప్రారంభమైన కవి యాత్ర తెలంగాణలోని అన్ని జిల్లాల్లో కవులను ఐక్యతను చేస్తూ తెలంగాణ సాహిత్య సంస్కృతిని పరిరక్షించుకునేందుకు దోహద పడిందని కొనియాడారు. ఇదే స్ఫూర్తి రాబోయే కాలంలో మరిన్ని యాత్రలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవులు దేవి ప్రియ దశరథ్ నివేదిత ప్రసన్న శ్యాం కుమార్ తదితరులు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభం

**దిలావర్‌పూర్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
యాసంగిలో రైతులు పండించిన వారి ధాన్యంకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఐకెపి ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని డిఆర్‌డిఓ శ్రీనివాస్ తెలిపారు. శనివారం దిలావర్‌పూర్ మండలంలో గుండెపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతుల అవసరాల మేరకు పౌరసరఫల శాఖ ఆదేశాలతో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు రైతులు ఉన్నారు.





### రైతుల ఖాతాలలో

## రూ.35 లక్షల జమ

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నాణ్యమైన వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఇప్పటి వరకు 1 వేయి 493 మంది రైతుల వద్ద నుండి 12 వేల 74 మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 35 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అదనపు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## బాసర ఆలయ ఉద్యోగుల ర్యాలీ

**ముథోల్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
పహల్గంలో జరిగిన ఉగ్రవాద దాడికి నిరసనగా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ ఉద్యోగులు శనివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ప్ల కార్డుల ప్రదర్శన జరిపారు. ప్రధాన రాజగోపురం నుండి వ్యాస ఆలయం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ ఉగ్రవాదం సమూలంగా నశించి దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి ప్రార్థనలు జరిపామన్నారు. కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు అర్చక సిబ్బంది తాత్కాలిక సిబ్బంది పాల్గొన్నారు.

## అవార్డు రావడంలో మీడియా కీలక పాత్ర



**ఆదిలాబాద్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా జిల్లా అడ్మినిస్ట్రేషన్, నార్నూర్ బ్లాక్ అస్పరేషనల్ ప్రోగ్రాం 2024కు గాను ఢిల్లీలో ఈనెల 21న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని, ఈ అవార్డు రావడంలో మీడియా కీలక పాత్ర పోషించిందని ఆదిలాబాద్ కలెక్టర్ రాజార్షి షా అన్నారు. ఈ సందర్భంగా శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో డిపిఆర్ఓ తిరుమల ఆధ్వర్యంలో జిల్లాలోని ఆయా పత్రిక ప్రతినిధులు, మండల, నియోజకవర్గ, విలేకరులు కలిసి కలెక్టర్‌ను సన్మానించారు. రానున్న రోజుల్లోనూ మీడియా సహకారం ఎంతో అవసరమని, మీడియా సమాజంలో నాలుగవ పిల్లర్‌గా నిలుస్తూ మంచి చెడులను ప్రజల్లోకి తీసుకువెళ్లడం ద్వారానే అవార్డు వచ్చిందన్నారు. రాబోయే రోజు ల్లోనూ మీడియా సహకారం ఉండాలని కోరారు. ఇందులో పలువురు పత్రికా ప్రతినిధులు, ఎడిటర్లు, ఇతర మండల, నియోజకవర్గ విలేకరులు పాల్గొన్నారు.

**అభినందించిన న్యాయమూర్తులు...**
అవార్డు అందుకున్న కలెక్టర్ రాజర్షి షాను జిల్లా ప్రధానన్యాయ మూర్తి, సెషన్స్ జడ్జి కె.ప్రభాకర రావ్, అదనపు జిల్లా సెషన్స్ జడ్జి శివరాం ప్రసాద్‌లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా పుష్ప గుచ్చం అందించి అభినందనలు తెలియజేశారు.

### ఫ్లోరైడ్ నివారణకు

## ఆర్వో ప్లాంట్ ఏర్పాటు

### ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా

**ఉట్నూర్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
ఫ్లోరైడ్ బారిన పడకుండా ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా పేర్కొన్నారు. శనివారం ఆమె ఉట్నూర్ మండలంలోని ఉమాపతి కుంట గ్రామంలో పర్యటించారు. పీఓ రాకతో గ్రామస్తులు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఓ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ఉమపాతికుంటతో పాటుగా చుట్టు పక్కల గ్రామాల నీటిలో ఫ్లోరైడ్ సమస్యతో తీవ్ర అనారోగ్య ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయా గ్రామస్థులు తమ దృష్టికి తీసుకోవచ్చినట్లు పీఓ వివరించారు. ఈ సమస్యలు తలెత్తకుండా ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం పీఓ ఖు ష్బూ గుప్తాను గ్రామస్తులు సన్మానించారు. పీఓ వెంట హార్టి కల్చర్ ఆఫీసర్ సందీప్ కుమార్, ఆర్పీజీ ఫౌండేషన్ ప్రోగ్రాం ఆఫీసర్ రవి కుమార్, ఆర్పీజీ ఫౌండేషన్ ప్రోగ్రాం సభ్యులు వెంకటేష్ ఉన్నారు.





# భూ భారతి చట్టం అమలుతో
# భూ సమస్యల పరిష్కారం

■ అవగాహన సదస్సులో కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంటకేటష్ దోత్రే

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం-2025 ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం తిర్యాణి మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్సీ దండే విఠల్, ఆర్డీవో లోకేశ్వర్ రావులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం అంబేద్కర్ జయంతి రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలు, హక్కుల ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం ఉందని, తద్వారా ఎంతోమంది రైతుల సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. చట్టంలో కీలకమైనది అప్పీలు వ్యవస్థ అని, ఎవరైనా రైతుకు అన్యాయం జరిగినట్లయితే ఆపిల్ వ్యవస్థ ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. తహసిల్దార్, రాజస్వ మండల అధికారి, జిల్లా కలెక్టర్, సిసిఎల్ఎ స్థాయిలలో అప్పిలు చేసుకోవచ్చని తెలిపారు. గ్రామాలలో చాలావరకు భూమి హద్దుల గొడవలు ఉంటాయని, కానీ భూభారతిలో రీ సర్వే, కొనుగోలు, పాలు పంపకాలు, దాన దస్తావేజులు, విరాసట్ పట్టా మార్పిడికి తప్పనిసరిగా కమతం జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ గొడవలు ఉండవని తెలిపారు. జూన్ 2వ తేదీ తర్వాత ప్రతి గ్రామంలో భూ సమస్యలపై రెవెన్యూ సదస్సు నిర్వహించడం ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. భూభారతి చట్టంలో బాధితులకు న్యాయ సలహా వ్యవస్థ ఉందని, గతంలో గ్రామాలలో గ్రామ పరిపాలన, విఆర్ఓ/వి.ఆర్.ఏ వ్యవస్థ ఉండేవని, వారిని ఇతర శాఖలలో సర్దుబాటు చేయడం వల్ల గ్రామాలలో భూ సమస్యలు పెరిగాయని, త్వరలో గ్రామ పాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్ల నియామకంతో భూ సమస్యలను తగ్గించవచ్చని తెలిపారు. విరాసత్ మార్పిడికి వారసులకు అందరికీ నోటీసులు జారీ చేసే ప్రక్రియ ఉందని, చిత్త ద్వారా భవిష్యత్తులో ఎలాంటి గొడవలు ఉండవని తెలిపారు. ప్రతి రైతు భూభారతి చట్టంలోని అంశాల పట్ల అవగాహన చేసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ధరణి చట్టం ద్వారా చాలామంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ధరణిలో ఎలాంటి సమస్యలు పరిష్కారం కాలేదని తెలిపారు. భూమి విషయాలలో కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరిగేవని, ఇప్పుడు అలాంటి సమస్య ఉండదని, ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని తెలిపారు. భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన అంశాలు రైతులకు ఎంతో మేలు చేస్తుందని, ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. 1/70 చట్టంకు లోబడి భూభారతి చట్టం రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, తహసిల్దార్ సూర్య ప్రకాష్, సహకార సంఘం అధ్యక్షులు చుంచు శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## రిమ్స్ సూపర్ స్పెషాలిటీ సేవలు
# సద్వినియోగం చేసుకోవాలి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్సలు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందజేస్తున్నామని దీనిని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ తెలిపారు. అన్ని విభాగాలలో వైద్యులు అందుబాటులో ఉన్నారని ఈ మేరకు గడిచిన కొద్ది రోజుల్లో చిన్నపిల్లల్లో వచ్చే వివిధ అనారోగ్య సమస్యల నేపథ్యంలో వారికి అవసరమైన అరుదైన శత్రచికిత్సలు విజయవంతంగా చేయడం జరి గిందని శనివారం రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడిం చారు. ఇంకా రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రెండు విభాగాలలో కార్డియాలజీ న్యూరాలజీ సంబంధించిన వైద్యులు రావాల్సి ఉందని మిగతా అన్ని విభాగాలకు అందుబాటులో వైద్య సౌకర్యంతో పాటు వైద్యులు ఉన్నారని పేర్కొన్నారు. క్యాన్సర్ వివిధ గ్యాస్ట్రో పీడియాస్టిక్ గైనకాలజీ, హెర్నియా, కిడ్నీలలో రాళ్లు, పైల్స్ తో బాధప డుతున్న వారికి సైతం ఎండోస్కోపీ ద్వారా శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల నిర్మల్ ఆసిఫాబాద్ తో పాటు మహారాష్ట్రలోని ప్రజలు రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకుంటు న్నారని తెలిపారు. ఇందులో వైద్యులు దేవదాస్, వివేక్ రాథోడ్ డాక్టర్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## కార్పొరేట్ కాలేజీల ఏజెంట్లతో విద్యార్థుల
# తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి

**చెన్నూర్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
కార్పొరేట్ కాలేజీల ఏజెంట్లతో విద్యార్థుల తల్లిదండ్రులు భద్రంగా ఉండాలని బీజే వైఎం రాష్ట్ర నాయకుడు శివకుమార్ ఒక ప్రకటనలో సూచించారు. ప్రతిరోజు గ్రామాల్లో శ్రీ చైతన్య, నారాయణ కళాశాలలో అడ్మిట్ చేయాలని కొంత మంది ఏజెంట్లు కమిషన్ బేసిక్ లో పనిచేస్తూ పదవ తరగతి పాసైన విద్యార్థుల ఇండ్ల చుట్టూ తిరుగుతూ తమ కాలేజీలో అడ్మిట్ చేయిస్తే మీ పిల్లల భవిష్యత్తు బాగుంటుందని మాయమాటలు చెప్పి ఫీజులలో కూడా రాయితీ ఇప్పిస్తామని 5000 రూపాయల అడ్వాన్స్ తీసుకొని తల్లిదండ్రులను, విద్యార్థులను మోసగించి పబ్బం గడుపుకుంటున్నారని పేర్కొన్నారు. పదవ తరగతి చదివిన పాఠశాలల నుండి విద్యార్థుల అడ్రస్సులు తీసుకొని విద్యార్థుల తల్లిదం డ్రులను సంప్రదించి అప్లికేషన్ నింపుకొని అడ్మిట్ చేసుకుంటున్నారని, ఎవరైతే ఏజెంట్లు గ్రామాలలో తిరుగుతూ అడ్మిషన్లు చేయిస్తున్నారో వారికి కాలేజీ యజమాన్యంతో ఎటువంటి సంబంధం ఉండదని పిల్లలను సదరు కాలేజీలలో జైన్ చేయించి తర్వాత ఏదైనా సమస్య ఉన్నదని ఏజెంట్‌కు ఫోన్ చేస్తే ఏజెంట్లు స్పందించడం లేదన్నారు. కనీసం కాలేజీవాళ్ళ పేరు చెప్తే కూడా వారు ఎవరో తమకు తెలియదని కాలేజీల సిబ్బంది అంటున్నారని ఆయ న పేర్కొన్నారు. ఏజెంట్ చెప్పే మాయమాటలు చెప్పి తల్లిదండ్రులు మోసపోకూడదని ఇలాంటి వారిపై పోలీసులు వారి ఐడీ కార్డు చెక్ చేసి మోసపోతున్న తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# ఉగ్రదాడికి నిరసనగా ఖానాపూర్ బంద్




**ఖానాపూర్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
కశ్మీర్‌లోని పహాల్గాంలో హిందువులే లక్ష్యంగా పర్యటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తూ శనివారం నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోని వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంద్‌ను పాటిం చారు. ఈ సందర్భంగా ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పిం చారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటం లో దేశానికి అండగా నిలుస్తామని తెలిపారు. ముష్కరను పట్టుకుని కఠినంగా శిక్షించాలంటూ డిమాండ్ చేశారు.



## కుటుంబ సమస్యలు ఉంటే
# పోలీసులను సంప్రదించండి

**నిర్మల్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
కుటుంబంలో ఏ చిన్న సమస్యలు ఉన్న ఆర్థిక సంబంధమైన గొడవలు జరుగుతున్న పోలీసులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ రాకేష్ మీనా తెలిపారు. లక్ష్మణ చందా మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన బైర ఎర్రన్న తన కుమారుడైన బైరవ అశోక్లు ఇంటి గొడుగుల కారణంగానే హత్య చేయడం జరిగిందని నిందితుని పట్టుకొని అరెస్టు చేయడం జరిగిందన్నారు. తండ్రి కొడుకులు మధ్య వివాదాలు ఉన్నప్పుడు వారు పోలీసుల సంప్రదించినట్లయితే వారిద్దరికీ కౌన్సిలింగ్ నిర్వహించి సమస్యకు పరిష్కారం చూపే వారమని కొడుకు చనిపోగా తండ్రి కటకటాల పాలైన కుటుంబం చిన్న బిన్నమైందని ఇటువంటి ఘటనలు జరగకుండా భరోసా కేంద్రం పనిచేస్తుందని తెలిపారు. భరోసా కేంద్రం ద్వారా ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపడం జరిగిందని జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఎవరికి ఏ సమస్య వచ్చినా దాన్ని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని చూసుకోవాలని కోరారు. సిఐ గోవర్ధన్ రెడ్డి ఎస్సై మాలిక్ రహిమాన్ పాల్గొన్నారు.

# వనజీవి రామయ్యకు నివాళులు

**నిర్మల్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
ప్రకృతి ప్రేమికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య కుమ్మర ఉద్యోగుల సంక్షేమ సంఘం ఘన నివాళి అర్పించింది. శనివారం నిర్మల్ ఎస్ టి యు భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వనజీవి రామాయ మృతి యావత్ దేశానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో సాయన్న, సినిమాస్ మధు సిలారి, శంకర్, రవికాంత్‌లు ఉన్నారు.




# అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు

## అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శనివారం ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలని, పథకం నిబంధనల ప్రకారం అర్హులైన వారందరికీ గృహ నిర్మాణం కోసం ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. పథకం అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారులు మిగిలి ఉన్నట్లయితే వారిని గుర్తించి వారికి లబ్ధి చేకూరే విధంగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. నిరుపేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చి లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాన్ని అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు అందే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# 'రజత' ఉత్సవం

## నేడు వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ భారీ సభ

- 25 ఏండ్ల పండుగకు సిద్ధమైన పార్టీ శ్రేణులు
- ఉమ్మడిజిల్లా నుంచి తరలివెళ్లనున్న వేలాది మంది
- ఆది నుంచి ఉద్యమ పార్టీతోనే ఆదిలాబాద్ జిల్లా
- పార్టీ శ్రేణుల్లో జోష్ నింపనున్న కార్యక్రమాలు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సన్నాహక సమావేశాలు
- నియోజకవర్గాల్లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యేలు
- ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న కొందరు నాయకులు
- గులాబీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ తరలింపునకు సన్నాహం
- తీవ్ర ఎండల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు

**24సంవత్సరాలు పూర్తిచేసుకుని 25సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న బీఆర్ఎస్ పార్టీ.. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేసిన నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు యాక్టివ్ అయ్యారు. ఆయా నియోజకవర్గాల్లో పార్టీ కేడర్‌ను సన్నద్ధం చేసేందుకు మాజీ ఎమ్మెల్యేలు గత 20రోజులుగా సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేస్తూ జనాల తరలింపునకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.** మండలాల వారీగా కార్యకర్తలు, నాయకులతో మాట్లాడుతూ సభ విజయవంతం చేసేందుకు విస్తృతంగా సమావేశాలు నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మాజీ మంత్రి, ఆదిలాబాద్ బీఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జీ జోగురామన్న, కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి, బోథ్ ఎమ్మెల్యే, ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్ నేతృత్వంలో దిశా నిర్దేశం చేశారు. కొంతకాలంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో స్తబ్ధంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం నేపథ్యంలో కొత్త జోష్‌తో ముందుకు సాగుతోంది. 2001ఏప్రిల్ 27న ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) ప్రస్తుతం భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా కొనసాగుతోంది. 24ఏళ్లు పూర్తి చేసుకున్న ఆ పార్టీ 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ శ్రేణులకు దిశానిర్దేశం చేయడంతో పాటు.. భవిష్యత్ కార్యాచరణ కూడా ప్రకటించనున్న నేపథ్యంలో సర్వత్రా ఆసక్తి నెలకొనడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శ్రేణులు భారీగా తరలేందుకు సిద్ధమయ్యారు.



(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి) కొంతకాలంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో స్తబ్ధంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం నేపథ్యంలో కొత్త జోష్‌తో ముందుకు సాగుతోంది. 2001ఏప్రిల్ 27న ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) ప్రస్తుతం భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా కొనసాగుతోంది. 24ఏళ్లు పూర్తి చేసుకున్న ఆ పార్టీ 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ శ్రేణులకు దిశానిర్దేశం చేయడంతో పాటు.. భవిష్యత్ కార్యాచరణ కూడా ప్రకటించనున్న నేపథ్యంలో సర్వత్రా ఆసక్తి నెలకొనడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శ్రేణులు భారీగా తరలేందుకు సిద్ధమవుతున్నారు. అధికారం కోల్పోయిన తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరుగుతున్న భారీ బహిరంగ సభ కావడంతో ఉత్కంఠ నెలకొంది. ఉమ్మడి జిల్లాలోని ప్రతీ నియోజకవర్గం నుంచి దాదాపు 10వేల మందిని తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్న బీఆర్ఎస్ నాయకులు ఆ దిశగా కసరత్తు మొదలుపెట్టారు. పది నియోజకవర్గాల నుంచి భారీగా జనస మీకరణ చేపట్టాలన్న లక్ష్యంతో గత 20 రోజులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఇప్పటికే పలు ప్రైవేట్ వాహనాలతో పాటు 250ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకుని నియోజకవర్గాల వారీగా కేటాయింపు చేశారు. తీవ్రమైన ఎండల నేపథ్యంలో జనసమీకరణ విషయంలోనూ ప్రత్యేక దృష్టి సారించారు. వృద్ధులు, మహిళలు, పిల్లలను బహిరంగ సభకు రావద్దనే సూచిస్తున్నారు. కేవలం యువతకు మాత్రమే ప్రియారిటీ ఇస్తూ సన్నాహక సభల్లో పలు సూచనలు చేస్తున్నారు. (బీఆర్ఎస్) రజతోత్సవ సభ నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపనుంది.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పుట్టి ఎన్నో ఏండ్ల ఉద్యమ ప్రస్తానం సాగించి.. ఆటుపోటన్లు ఎదుర్కొని స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన బీఆర్ఎస్ పార్టీ 25 ఏండ్ల ఆవిర్భావ పండుగకు సిద్ధమైంది. ఈ సభను పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అధినేత కేసీఆర్ స్వయంగా అన్ని జిల్లాల పార్టీ నాయకులతో సమీక్షించి దిశానిర్దేశం చేశారు. 1,300 ఎకరాల భారీ విస్తీర్ణంలో లక్షలాది మందితో సభ నిర్వహించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ఇందులో భాగంగా నెల రోజుల నుంచి అన్ని జిల్లాల్లో పార్టీ విస్తృత కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్నది. తొలుత ప్రతి నియోజకవర్గంలో సన్నాహక కార్యక్రమాలు నిర్వహించారు. వాల్ రైటింగ్‌లు, నాయకులతో నిత్యం సమావేశాలు ఏర్పాటు చేసుకుంటూ రజతోత్సవ పండుగను విజయ వంతం చేసేందుకు సన్నాహాలు చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని నియో జకవర్గాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాలు పార్టీ శ్రేణుల్లో నూతన జవసత్వాలు, కొత్త ఉత్సా హాన్ని నింపాయి. అదే ఉత్సాహంతో నేడు హన్మ కొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే సభకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి వేలాది మంది కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలివెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో 25 ఏండ్ల బీఆర్ఎస్ ప్రస్తానం ఎలా సాగింది. రానున్న రోజుల్లో పార్టీ ఎలాంటి కార్యాచరణతో ముందుకు వెళ్లనుందన్నది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

**ముందు నుంచి బీఆర్ఎస్‌కు తోడు...**

తెలంగాణ ఉద్యమ పార్టీ బీఆర్ఎస్‌కు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలు ముందు నుంచి తోడుగా నిలిచారు. 2001లో పార్టీ ఆవిర్భావం అనంతరం 2004 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసింది. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో 28 సీట్లలో బీఆర్ఎస్ జయకేతనం ఎగురవేయగా, ఉమ్మడి జిల్లా నుంచి బోథ్, ముథోల్, ఖానాపూర్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ గెలుపొందింది. అదే సమయంలో ఆదిలాబాద్ ఎంపీ సీటును కైవసం చేసుకుంది. రాష్ట్ర సాధన కోసం అధినేత కేసీఆర్ నాడు పార్టీ నుంచి గెలుపొందిన నాయకులను రాజీనామా చేయాలని కోరగా.. ఎంపీ సహా, ఖానాపూర్ ఎమ్మెల్యే కేసీఆర్ నిర్ణయాన్ని గౌరవిస్తూ రాజీనామాలు చేశారు. మిగిలిన రెండు నియోజకవర్గాల్లో గెలిచిన ఎమ్మెల్యే అసమ్మతి వర్గంగా నిలిచిపోయారు. ఉప ఎన్నికల్లో ఎంపీ సీటుసహా ఖానాపూర్ ఎమ్మెల్యే సీటును బీఆర్ఎస్ కోల్పోయింది. దీంతో ఉమ్మడి జిల్లాలో పార్టీకి గడ్డు పరిస్థితులు ఎదురయ్యాయి. కానీ.. తెలంగాణ ఉద్యమం ముందు అవేవి పని చేయలేదు.

ఉద్యమ కాలంలో బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా నాయకులు వలస వచ్చారు. 2014లో తెలంగాణ ఏర్పడ్డాక జిల్లాలో పార్టీకి తిరుగులేకుండా పోయింది. స్వరాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఏడు స్థానాల్లో పార్టీ గెలుపొందింది. నిర్మల్, సిర్పూర్ నుంచి గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇక మిగిలిన ఒక్క ముథోల్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే కొన్ని రోజులకు బీఆర్ఎస్‌లో చేరారు. అలా పది అసెంబ్లీ స్థానాల్లో అన్నింటిలోనూ బీఆర్ఎస్ పాగా వేసింది. అనంతరం 2019లో జరిగిన ఎన్నికల్లో తొమ్మిది స్థానాల్లో బీఆర్ఎస్ జయకేతనం ఎగురవేసింది. ఆసిఫాబాద్ నుంచి గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి బీఆర్ఎస్‌లో చేరారు. అలా పదేండ్లు ఉమ్మడి జిల్లాలో పార్టీ వెలుగు వెలిగింది. కానీ.. 2023 ఎన్నికల్లో ప్రజా తీర్పు మరోలా వచ్చింది. తెలంగాణలో పార్టీ అధికారం కోల్పోయినప్పటికీ ప్రజల్లో బీఆర్ఎస్ నమ్మకం మాత్రం సడల్లేదు. తెలంగాణలో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ పాలనపై ప్రజలు విసుగెత్తిపోయారని బీఆర్ఎస్ నాయకులు విమర్శిస్తున్నారు.

**ఉద్యమ స్ఫూర్తితో ముందుకు :**
**బాల్క సుమన్, బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు**

తెలంగాణకు అన్యాయం చేసేందుకు ఆంధ్ర కుట్రలు మళ్లీ మొదలైనయ్. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదు. ఇలాంటి పరిస్థితుల్లో 2001 నుంచి తెలంగాణ కోసం ఎలాంటి ఉద్యమమైతే చేశామో.. అదే ఉద్యమ స్ఫూర్తితో తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నది. రజతోత్సవ సభతో ఆ దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉన్నది. మంచిర్యాల జిల్లా నుంచి దాదాపు 10 వేల నుంచి 12వేల మందిని సభకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.

**బీఆర్ఎస్‌తోనే భవిష్యత్ :**
**దుర్గం చిన్నయ్య, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే**

బీఆర్ఎస్‌తోనే తెలంగాణ ప్రజల భవిష్యత్ ముడిపడి ఉంది. 25 ఏండ్లలో తెలంగాణ కోసం ఎన్నో త్యాగాలు చేసింది బీఆర్ఎస్. ప్రజల కోసం కొట్లాడి అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ. పదేండ్ల పాలనలో ప్రజల కోసం పరితపించిన పార్టీ. ఈ విషయం ఇప్పటికే ప్రజలకు అర్థమైంది. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ అధికారంలో రావడం కాయం. రజతోత్సవంలో మా అధినేత కేసీఆర్ ఎలా దిశానిర్దేశం చేస్తే అలా పార్టీని బలోపేతం చేసుకుంటూ వెళ్తాం. ఈ సభకు నియోజకవర్గం నుంచి దాదాపు 4 వేల మంది కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలేందుకు సిద్ధమయ్యారు.

**చరిత్రలో నిలిచిపోయేలా సభ :**
**నడిపెల్లి దివాకర్‌రావు, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే**

తెలంగాణ ఉద్యమ సమయంలో సకల జనుల సమ్మె, మానవహారం, పీపుల్స్‌మార్చ్ ఇలా ఎన్నో మైలురాళ్ల లాంటి కార్యక్రమాలను బీఆర్ఎస్ చేపట్టింది. ఇదే అదే స్ఫూర్తితో చరిత్రలో నిలిచిపోయేలా రజతోత్సవసభకు ఏర్పాట్లు చేస్తున్నది. గ్రామ గ్రామాల్లో బీఆర్ఎస్ పండుగ వాతావరణం నెలకొన్నది. 27న జెండాను ఎత్తే కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి, సభకు తరలివెళ్లేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సిద్ధమయ్యారు. ఈ సభలో తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ ఒక మంచి మెసేజ్ ఇవ్వనుంది. 25 ఏండ్ల పండుగ నేపథ్యంలో ప్రజలు, కార్యకర్తల్లో నూతన ఉత్తేజం నెలకొంది. మంచిర్యాల నుంచి పెద్దసంఖ్యలో సభకు తరలివెళ్లేలా ఏర్పాట్లు చేసుకున్నాం.

**స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు మొగ్గు : కోవ లక్ష్మి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే**

రజతోత్సవ సభకు ఆసిఫాబాద్ నియోజకవర్గం నుంచి 3000 మందిని తరలించాలనేది లక్ష్యం. కానీ ప్రజలు స్వచ్ఛందంగా సభకు రావడానికి మొగ్గుచూపుతున్నారు. సన్నాహక సమావేశంలో ఐదు వేల మంది సభకు వచ్చేందుకు సిద్ధమని చెప్పారు. ఈ మేరకు వాహనాలు ఏర్పాటు చేసి వారిని తరలించేందుకు చర్యలు తీసుకున్నాం, ఈ సభతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపనున్నదనడంలో ఎలాంటి సందేహం లేదు. కేసీఆర్ దిశానిర్దేశంతో రానున్న రోజుల్లో పార్టీని బలోపేతం చేయడానికి, ప్రజల్లోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాం.

**బీఆర్ఎస్ బైక్ ర్యాలీ...**

భారత రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంచిర్యాల పట్టణంలో శనివారం మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ ల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఐబి చౌరస్తా నుంచి వెంకటేశ్వర టాకీస్, పోలీస్ స్టేషన్, రైల్వే స్టేషన్, ముకరం చౌరస్తా, శ్రీనివాస టాకీస్ మీదుగా ఐబీ చౌరస్తా వరకు సాగింది. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, టీబీజీకేఎస్, ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారెంటీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన..**
**గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం**
**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్**



**మందమర్రి, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, 420 హామీలతో అధికారం చేపట్టి ఏడాదిన్నర గడిచినప్పటికీ ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్కటి అమలు చేసిన పాపాన పోలేదని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ప్రభుత్వ విప్, మాజీ పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ విమర్శించారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభను పురస్కరించుకొని పట్టణంలో శనివారం నిర్వహించిన సన్నాహక బైక్ ర్యాలీకి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరిట ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని అన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం, కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే మూడు సంవత్సరాలు కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వచ్చే రెండు దశాబ్దాలు రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, అవినీతి లక్ష్యంగా పాలనను పడకేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. చెన్నూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పడకేసిందని కాంగ్రెస్ అధికారంలో చేపట్టిన తర్వాత నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు కాలేదని ఆయన ఆరోపించారు. నియోజకవర్గంలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి గెలిచిన ఎమ్మెల్యే వివేక్ గెలిచిన అనంతరం హామీల అమలు మరిచి మంత్రి పదవి కోసం పైరవీలు చేస్తూ నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసారని మండిపడ్డారు. నియోజకవర్గంలో వ్యవసాయ యూనివర్సిటీ, మైనింగ్ కాలేజ్ ఏర్పాటు, యువతకు 45 వేల ఉద్యోగాలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయకపోగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను ఇప్పటికీ పంపిణీ చేయడం లేదని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, నియోజకవర్గంలో ఇచ్చిన హామీల అమలు కొరకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. వరంగల్ లో జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభను నియోజకవర్గం ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ రాజా రమేష్, మాజీ జెడ్పిటిసి సభ్యులు వేల్పుల రవి, మాజీ వైస్ ఎంపీపీ లౌడం రాజ్ కుమార్ పట్టణ నాయకులు జె రవీందర్, బండారి సూరిబాబు అబ్బాస్, తిరుపతిరెడ్డి తోట సరేందర్, బట్టు రాజ్ కుమార్, బర్ల సదానందం, సాగర్‌లు పాల్గొన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ఎల్కతుర్తి సభ సన్నాహక సమావేశానికి మండలంలోని బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికార చేపట్టి ఏడాదిన్నర గడిచినప్పటికీ ఇచ్చిన హామీలు అమలులో పూర్తిగా విఫలమైందన్నారు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా రెపరెపలాడడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.



## ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలి

**భైంసా, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీల ద్వారా పేద వర్గాలకు ఇందిరమ్మ ఇల్లు అందకుండా పోయే ప్రమాదం ఉందని ఈ కమిటీలను వెంటనే రద్దు చేయాలని బిజెపి నాయకులు ఆందోళన నిర్వహించారు. శనివారం కుబీర్ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ఎంపీడీవో కార్యాలయంలో ధర్నా చేసి ఎంపీడీవో కు వినతిపత్రం అందించారు. కమిటీ సభ్యులు వారికి అనుకూలమైన వారికి ఇండ్లు ఇచ్చి పేదలకు అన్యాయం చేస్తున్నారని వారు ఆరోపించారు, దీనిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**మందమర్రి, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
మందమర్రి పట్టణానికి చెందిన పలువురికి సీఎం సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ పంపిణీ చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధితులకు మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు.



# గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

**ఎమ్మెల్సీ దండె విఠల్ - ఆలయంలో పూజలు**



**తిర్యాణి, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్సీ దండె విఠల్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ జెన్సీ ప్రాంతాల్లో లైసెన్సులు లేకుండా ఇబ్బందులు పడుతున్న గీత కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. ఎల్లమ్మ గుడి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి ప్రహరీ, కమ్యూనిటీ హాల్ నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం గౌడ కులస్తులు ఎమ్మెల్సీని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు, జిల్లా నాయకుడు జువ్వాజి అనిల్ గౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాళ్ల శ్రీనివాస్ గౌడ్, ప్రచార కార్యదర్శి మార్క శంకర్ గౌడ్, మండలాధ్యక్షుడు సాగర్ పాల్గొన్నారు.

# ఫిర్యాదులను వెంటే పరిష్కరించాలి

**వాంకిడి, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బాధితుల ఫిర్యాదులు స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని ఏఎస్పీ చిత్తరంజన్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్లో వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, రికార్డులు తనిఖీ చేశారు. ఎస్సై, పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమస్యలు తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి సీసీ కెమెరాలు అమర్చుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. సీఐ సత్యనారాయణ, ఎస్సై ప్రశాంత్, సిబ్బంది ఉన్నారు.



# నిర్మల్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**నిర్మల్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలోని బీసీ సంక్షేమ శాఖ వసతి గృహంలో చదివి ఇంటర్లో అత్యుత్తమ మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు శనివారం హైదరాబాదులో ప్రతిభ పురస్కారం పదివేల నగదును అందుకున్నారు. బీసీ సంక్షేమ కార్యాలయంలో జరిగిన ప్రతి కార్యక్రమంలో ఇంటర్మీడియట్ చదువుతున్న జి మదన్ వెయ్యి మార్కులకు 968 రావుల అనిత 926 మార్కులు సాధించడంతో ఈ ప్రతిభ దక్కింది. విద్యార్థులకు ప్రశంసా పదంతో పాటు ఒక్కొక్కరికి పదివేల చొప్పున ఆర్థిక సాయం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి శ్రీనివాస్ వార్డెన్ యోగేష్ అధికారులు పాల్గొన్నారు.



## కేఆర్కే కాలనీలో కమ్యూనిటీ
# కాంటాక్ట్ ప్రోగ్రాం

**ఆదిలాబాద్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
ప్రజల రక్షణ సురక్షితలో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలోని స్థానిక కేఆర్కే కాలనీలో శనివారం 9 గంటల ప్రాంతంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఎలాంటి సందర్భంలోనూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ రాదని, రాత్రి సమయాలలో అనవసరంగా తిరగరాదని, ఈవ్ టీజింగ్, మహిళలను వేధించడం లాంటివి చేయకూడదని, గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని స్థానిక ప్రజలకు సూచించారు. బయటి రాష్ట్రాలు,బయట దేశాల నుండి వచ్చిన వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఇళ్లను అద్దెకు ఇవ్వాలని, వారు ఎలాంటి నేరాలకు పాల్పడిన యజమానులపై కూడా కేసులు నమోదు అయితాయని గుర్తుంచుకోవాలన్నారు. 250 మంది పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొని కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని ఈ కార్యక్రమంలో దాదాపు సరైన ధ్రువపత్రాలు లభించని 107 ద్విచక్ర వాహనాలు,6 ఆటోలు ఒక మినీ ట్రాలీని తాత్కాలికంగా స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. 31 అనుమానస్పద వ్యక్తులను గుర్తించామని తెలిపారు. మాదకద్రవ్యాల కై డాగ్ స్క్వాడ్ తో ప్రత్యేకంగా ఐదు గృహాలను తనిఖీ చేసి, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా ఉండాలని సూచించారు. తనిఖీలలో భాగంగా నాలుగు మద్యం బెల్టు షాపులను గుర్తించి, కేసులు నమోదు చేసి వీరి వద్దనుండి దాదాపు 146 మద్యం క్వార్టర్ బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్నారు. ఫింగర్ ప్రింట్ పరికరం ద్వారా 20 మంది బయట వారిని గుర్తించినట్లు పేర్కొన్నారు. నంబర్ ప్లేట్, ట్యాంపరింగ్, మోడిఫైడ్ సైలెన్సర్లను బిగించిన వాహనాలు, నెంబర్ ప్లేట్ లేని 20 వాహనాలను పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పిఎల్ జీవన్ రెడ్డి, సిఐలు కే ఫణిదర్, బి సునీల్ కుమార్, సిహెచ్ కరుణాకర్, సాయినాథ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, వెంకటి, ఎస్సైలు, ఏఎస్ఐలు, స్పెషల్ పార్టీ, రిజర్వ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ యాప్‌ల ద్వార అందిస్తున్న సేవలపై ప్రచారం

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
ఆర్టీసీ యాప్‌ల ద్వారా అందిస్తున్న అత్యాధునిక సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో, శనివారం ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ కె.వి. రాజశేఖర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఆసిఫాబాద్ పట్టణంలోని పలుప్రభుత్వ కార్యాలయాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు శ్రీనివాస్ కు క్యూఆర్ కోడ్ స్కానర్ తో కూడిన ప్రత్యేక కీ చైన్‌ను అందజేశారు. అంతేకాక, ఫైర్ స్టేషన్ ఆఫీసర్ మరియు ఎస్.హెచ్.ఓకు కూడా ఈ కీచైన్లు అందించటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆర్టీసీ అందిస్తున్న సౌకర్యాలను ప్రయాణికులు పూర్తిగా వినియోగించుకోవాలన్నారు.





# అర్జున్ సర్కార్ పవర్‌ఫుల్ సాంగ్..

నేచురల్ స్టార్ నాని హీరోగా, శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తున్న కొత్త చిత్రం 'హిట్ 3'. శైలేశ్ కొలను దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఇప్పుడు రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. 'హిట్' ఫ్రాంచైజీలో వస్తోన్న మూడో చిత్రం కావడంతో అందరిలోనూ భారీ అంచనాలు ఉన్నాయి. మొదటి పార్ట్‌లో విశ్వక్ సేన్, సికండ్ పార్ట్‌లో అడివి శేష్ నటించి బ్లాక్ బస్టర్ హిట్లు అందుకున్నారు. ఇప్పుడు మూడో పార్ట్‌లో నేచురల్ స్టార్ నాని నటిస్తుండటంతో అందరిలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో నాని.. అర్జున్ సర్కార్‌గా పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించబోతున్నాడు. ఈ చిత్రం అన్ని పనులు పూర్తి చేసుకుని మే 1వ గ్రాండ్ లెవెల్లో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ వేగవంతం చేసిన మూవీ యూనిట్.. తాజాగా ఈ సినిమాలోని మూడో సాంగ్‌ను రిలీజ్ చేసింది. 'తన కోసమే నా పొగరే'.. అంటూ సాగే ఈ సాంగును మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ ఆలపించాడు. మిక్కీ జే. మేయర్ స్వరాలు అందించారు. ప్రస్తుతం ఈ సాంగ్ యూట్యూబ్‌లో అదిరిపోయే రెస్పాన్స్‌తో దూసుకుపోతుంది.

# జాగ్రత్తగా చూసుకున్నాడు...

నటి సమంత ఇటీవలే కోలీవుడ్ లో జరిగిన గోల్డెన్ క్వీన్ అవార్డుల కార్యరామంలో గోల్డెన్ క్వీన్ అవార్డును అందుకుంది. ఈ సందర్భంగా సామ్ వేదికపై మాట్లాడుతూ.. తన సినీ ప్రయాణం, వ్యక్తిగత అనుభవాల గురించి పంచుకుంది. ఈ క్రమంలో తన జీవితంలో ఒక ముఖ్యమైన వ్యక్తి గురించి పలు ఆసక్తికర విషయాలను చెప్పింది. అతడు తనను ఎంతో జాగ్రత్తగా చూసుకున్నారని, తమ బంధానికి పేరు పెట్టలేనని ఎమోషనల్ అయ్యింది సామ్. ఇంతకీ అతడు ఎవరు అని ఆలోచిస్తున్నారా? అయన మరెవరో కాదు సామ్ బెస్ట్ ఫ్రెండ్ నటుడు రాహుల్ రవీంద్ర. సామ్ రాహుల్ రవీంద్ర గురించి ప్రస్తావిస్తూ.. రాహుల్ అనేక సందర్భాల్లో తనకు అండగా నిలిచారని గుర్తుచేసుకుంది. తనకు ఆరోగ్యం బాగోలేని క్లిష్ట సమయంలో కూడా తోడున్నాడని చెప్పకొచ్చింది. ఉదయం లేచిన దగ్గర నుంచి సాయంత్రం పడుకునే వరకు రాహుల్ తనతోనే ఉంటూ ఎంతో జాగ్రత్తగా చూసుకున్నాడని తెలిపింది. రాహుల్ తో నా బంధానికి పేరు పెట్టలేను... స్నేహితుడా, సోదరుడా, కుటుంబ సభ్యుడా అనేది చెప్పలేను అంటూ రాహుల్ పై తన అభిమానాన్ని వ్యక్తపరిచింది. సామ్ చేసిన ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.







# వైష్ణవి చైతన్య న్యూ ట్రెండ్..

యూట్యూబ్ వెబ్ సిరీస్‌ల నుంచి సినీ ఇండస్ట్రీ వరకు వైష్ణవి చైతన్య తనదైన గుర్తింపు సంపాదించుకుంది. తొలి దశలో చిన్న పాత్రలతో ప్రయాణం మొదలుపెట్టిన ఈ బ్యూటీ, "బేబి" సినిమా సక్సెస్‌తో యువతలో క్రేజ్ ను సంపాదించుకుంది. చిన్న వయసులోనే మంచి నటనతో పాటు స్టైలిష్ ప్రెజెన్స్ చూపిస్తూ సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకుంది. ఇటీవల వైష్ణవి తన కొత్త ఫోటోషూట్ ను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసింది. బ్రౌన్ కలర్ ఫిటెడ్ గౌన్ ధరించిన ఆమె లుక్ ఫ్యాన్స్ ను కట్టిపడేసింది. సింపుల్ అయినా కూడా క్లాస్ టచ్ ఉన్న ఈ డ్రెస్‌తో వైష్ణవి అందాన్ని మరింత హైలైట్ చేసింది. పొడవైన జుట్టుతో స్టైలిష్ హెయిర్ డిజైన్, మేకప్ లుక్ ఈ ఫోటోలకు స్పెషల్ టచ్ ఇచ్చాయి. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ ఫోటోల్లో వైష్ణవి క్యాజువల్ పోస్టులే కాకుండా తనలో ఉన్న కాన్ఫిడెన్స్ ను కూడా చూపించింది. సాధారణమైన స్టూడియో బ్యాక్‌డ్రాప్ లో షూట్ చేసినా, లైట్ మరియు షేడో ప్లే వలన ఫోటోలకు కొత్త లుక్ వచ్చింది. ఆమె పోజింగ్ స్టైల్ చూసి ఫ్యాన్స్ "నెక్స్ట్ లెవెల్ స్టార్" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. వైష్ణవి కెరీర్ పరంగా కూడా నెక్స్ట్ స్టేజ్ కి వెళ్లే ప్రయత్నాలు చేస్తోంది. కొత్త సినిమాలు, వెబ్ సిరీస్ అవకాశాలు వరుసగా వస్తున్నాయి. ఆమె కెరీర్ లో "బేబి" తర్వాత భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. గ్లామర్ మిక్స్ చేసిన క్యారెక్టర్‌లకు కూడా సిద్ధమవుతూ, ఓల్డ్ స్కూల్ నుండి మోడర్న్ స్టైల్ లోకి మారుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఇక ఈ తాజా ఫోటోషూట్ చూస్తే, వైష్ణవి నటన మాత్రమే కాదు, ఫ్యాషన్ ప్రపంచంలోనూ తనదైన స్టైల్ సెట్ చేసుకుంటోంది అనిపిస్తోంది.

## భూ భారతి చట్టం అమలుతో
# భూ సమస్యలకు స్వస్తి

■ పెండింగ్‌లో ఉన్న సాదా బైనమాల క్రమబద్ధీకరణ ■ నూతన చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది ■ భూభారతిపై అవగాహన అవసరం ■ అవగాహన సదస్సులో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూభారతి చట్టంపై విస్తృత చర్చ జరగాలని, తద్వారా చట్టంపై అవగాహన కలిగి సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జిల్లా కేంద్రంలోని రెవెన్యూగార్డెన్లో శని వారం నిర్వహించిన ఆదిలాబాద్ అర్బన్ మండల భూభారతి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే శంకర్‌తో కలిసి సదస్సును ప్రారంభించారు. చట్టం విధివిధానాలపై అధికారులు రైతులకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ధరణి చట్టంలో లేని అనే క నిబంధనలను 1971 రెవెన్యూ చట్టంలోని మంచి అంశాలను తీసుకుని రైతులకు లబ్ధి చేకూర్చేలా భూభారతి చట్టాన్ని రూపొందించారన్నారు. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణితో అనేక అవస్థలు పడ్డ రైతులకు భూ భారతితో మేలు చేకూరనుందని వెల్లడించారు.



అనంతరం రైతుల నుంచి ఫిర్యాదులను స్వీకరించా రు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, అడిషనల్ కలెక్టర్ శ్యామలదేవి, ఆర్డీవో వినోద్ కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్, డీటీ విజయకాంత్, ఆర్ఐ యజువేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నేరడిగొండ మండలంలో ప్రభుత్వం నూతనంగా రూపొందించిన భూభారతి చట్టంతో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభించనుందని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మండల కేంద్రంలోని సూర్య గార్డెన్లో శని వారం భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో వినోద్ కుమార్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, తహసీల్దార్ ఎంఏ కలీం, డీటీ మ హేశ్, ఆర్ఎస్ఐ నాగోరావ్, ఎంపీడీఓ రాజ్వీర్, కుమారి పీఏసీఎస్ చైర్మన్ రమేశ్ రైతులు పాల్గొన్నారు.







## ఉత్తమ ప్రతిభకు
# నగదు బహుమతి
### ఎస్ఐ, కానిస్టేబుల్‌కు డీజీపీ అభినందన

**మంచిర్యాల, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన ఎస్ఐ, కానిస్టేబుల్‌కు డీజీపీ జితేందర్ నగదు బహుమతి అందించి, అభినందనలు తెలిపారు. గంజాయి కేసులో ఓ నిందితుడు ఎస్సారెస్పీ కెనాల్‌లో దూకి పారిపోతుండగా రామగుండం కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న ఎస్ఐ ఉపేందర్ ప్రాణాలకు తెగించి అందులో దూకి నిందితుడిని పట్టుకొని గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. శనివారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో ఎస్ఐ ఉపేందర్‌తో పాటు కానిస్టేబుల్ సంప త్‌కు నగదు బహుమతి అందించారు. డీజీపీ జితేందర్‌తో పాటు నార్కొటిక్స్ ఏడీజీ సందీప్ శాండిల్యలు వారిని ప్రత్యేకంగా అభినందించారు. నగదు రివార్డులు అందుకున్న ఎస్ఐ, కానిస్టేబుల్‌కు రామగుండం పోలీస్ కమీషన ర్ అంబర్ కిశోర్ ఝా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీజీమహేష్ భగవత్, ఏడీజీ(పర్సనల్) అనిల్, నార్కొటిక్స్ ఎస్పీ రూపేష్ పాల్గొన్నారు.

## పోడు భూముల వివరాలు
# అందించాలి

**బెజ్జూర్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
పోడు భూముల వివరాలు అందించాలని కర్జ వెల్లి డిప్యూటీ రేంజ్ అధికారి సంతోష్ కుమార్ అన్నారు. శనివారం బెజ్జూరు మండలంలోని కర్జవెల్లి రేంజ్ పరిధిలోని కాటేపల్లి, అంబాగట్,కుకుడ గ్రామాల్లో పోడు రైతులతో సమావేశాలు నిర్వహించారు. 2006, 2022 వరకు సాగు చేస్తున్న పోడు రైతుల ప్రభుత్వం పట్టాలిచ్చిందని, హక్కు పత్రాలు ఉన్న రైతులు ఆధార్ కార్డు, తదితర వివరాలతో రెండు రోజుల్లోగా అటవీ అధికారులకు సమర్పించాలని కోరారు.

# అందాల పోటీలను రద్దు చేయాలి
### పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ముష్క జ్యోతి



**మంచిర్యాల, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
సామ్రాజ్యవాద విష సంస్కృతిని మహిళలం దరూ వ్యతిరేకించాలని ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ముష్క జ్యోతి అన్నారు. 72వ ప్రపంచ సుందరి అందాల పోటీలను వ్యతిరేకిస్తూ, రద్దు చేయాలని కోరుతూ మహిళా, విద్యార్థి, యువజన, సాంస్కృతిక సంఘాల ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని మార్క్స్ భవనంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అందాల పోటీలు మహిళా సాధికారతకు సంకేతం కాదన్నారు. ప్రభుత్వం నిర్వహించకూడదనీ డిమాండ్ చేశారు. మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచే మిస్ వరల్డ్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. హైద రాబాదు వున్న చారిత్రక నేపథ్యం వల్లనే ఈ పోటీలకు వేది కగా ఎంపిక చేసినట్లు ఇది తెలంగాణ పర్యాటక రంగానికి గొప్ప అవకాశమని తెలంగాణ ఆహారం, ఆతిథ్యం, పర్యాటకం, చేనేత వస్త్రాలు, పెట్టుబడులుయిలా అన్ని రంగాలలో తెలంగాణ అభివృద్ధికి మిస్ వరల్డ్ పోటీలు ఒక అవకాశం అని స్మిత సబర్వాల్ చెప్పుకు రావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. తెలంగాణ మహిళలకు ఈ పోటీలు ఎంత మాత్రం గర్వకారణం కాదని తెలియజేశారు. తెలంగాణ ప్రతిష్టను ఇను మడిరప చేయడానికి అనేక మార్గాలు వుండగా మహిళలకు అవమానకరమైన, మహిళలను ప్రదర్శన వస్తువుగా చూపే సామ్రాజ్యవాద మార్కెట్కు ప్రయోజనాలు చేకూర్చే యీ పోటీలు హైదరాబాద్ వేదిక కావడం సిగ్గుపడాల్సిన విషయం గా ప్రకటిస్తున్నమన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన, మద్యం, మాదకద్రవ్యాల నియంత్రణ, మహిళలు భద్రత, అప్పుల భారంతో కుటుంబాలకు కుటుంబాలే ఆత్మహ త్యలకు పాల్పడుతున్న సంఘటనలు, పసిపిల్లలపై అమానుష అత్యాచారాలు, అస్తవ్యస్తంగా మారిన విద్యా వ్యవస్థ, ఆచా ర్యులు లేని విశ్వ విద్యాలయాలు, ఎండుతున్న పంట పొలాలు, రైతుల ఆత్మహత్యలు, మహిళా రైతుల కడగండ్లు వంటి అనేక సమస్యల పరిష్కారానికి కనీస చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రభుత్వాలు రోజు రోజుకీ పెరుగుతున్న కుల దురహంకార హత్యలు నిరోధించలేని పాలకులు అందాల పోటీలు మాత్రం నిర్వహించడం విషాదకారణమన్నారు. మిస్ వరల్డ్ కిరీటాన్ని ఎరగా చూపి మొత్తం భారతీయ స్త్రీలను సౌందర్య సాధనాలకు వినియోగదారులుగా మార్చడమే యీ పోటీల వెనక వున్న అసలు కుట్ర అన్నారు. మహిళలను వినియోగదారీ వస్తువుగా తయారుచేసే ప్రపంచ సుందరి పోటీలను సామ్రాజ్యవాద విష సంస్కృతిని వ్యతిరేకించి హైదరాబాద్లో జరిగే మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేసేంతవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.ఓ.డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.రమాదేవి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కోడిపుంజుల. లక్ష్మి, జిల్లా నాయకులు తీగల అనిత, పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి డి. శ్రీకాంత్, అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంతెన మల్లన్న, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జైపాల్ సింగ్, ఉమ్మడి జిల్లా కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ భూములను రక్షించాలి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని శ్రీ కేశవనాథ స్వామి ఆలయ భూములను అన్యాక్రాంతం నుండి రక్షించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు. శనివారం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... శ్రీ కేశవనాథ స్వామి ఆలయానికి మొత్తం దాదాపు 90 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. 83 సర్వే నంబర్ లో ఉన్నటువంటి 8.22 ఎకరాల భూమిలో కొందరు ఆలయ భూమిని ఆక్రమించి, తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉంటున్నారు. గతంలో రెవెన్యూ పరిధిలో ఉన్న క్రమంలో అలా తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారు ఆలయానికి నిర్ణీత కిరాయి చెల్లించాలని ఒప్పందాలు చేసుకున్నప్పటికీ ఇప్పటి వరకు ఎవరు



కూడా ఒక్క పైసా కూడా కట్టలేదని అన్నారు. ఎండోమెంట్ శాఖఅధికారులు పూర్తి సర్వే చేయించి ఆలయ భూములను రక్షించాలని కోరుతున్నట్లు తెలిపారు. దాదాపు సంవత్సరానికి 17 లక్షల ఆదాయం ఉన్న ఈ ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం

**ఆదిలాబాద్, ఏప్రిల్ 26 (ప్రభాత సమాచారం)**
మావల మండల కేంద్రం పరిధిలో నూతన 33/11 కేవీ సబ్ స్టేషన్‌ను శనివారం ప్రారంభించారు. దుర్గానగర్, న్యూ హౌజింగ్ బోర్డ్ కాలనీలలో డిమాండ్‌కు తగినట్లుగా విద్యుత్తు సరఫరా చేసేందుకు గానూ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. వినియగదారులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అవసరమైన పూర్తి చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు.

